కర్నూలు | నంద్యాల వార్త
9 మే 2025 శుక్రవారం పేజీలు 4

# నంద్యాల జిల్లాలో ఫ్లోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణా తరగతుల ఏర్పాటు

**- జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా**



**నంద్యాల, మే 8, ప్రభాతవార్త ప్రతినిధి**
ఆంధ్రప్రదేశ్ డిజిపి ఆదేశాలమేరకు ఫ్లోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ కార్యక్రమం నంద్యాల కెస్‌పి అధిరాజ్ సింగ్‌రాణా ఆధ్వర్యంలో గురువారం నంద్యాల పట్టణంలోని రామక్రిష్ణ పిజి కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటుచేశారు. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల నుంచి పోలీసు అధికారులు, సే ్టషన్‌రైటర్లు శిక్షణాతరగతుల్లో పాలొ ్గన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ నేరం చేసిన వ్యక్తి శిక్ష నుంచి తప్పించుకోకుండ నేరస్థలంలో సాక్షాధారాలసేకరణ, వాటి భద్రత ప్రమాణాలు ఎలా పాటించాలని అనే విషయాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని తెలియజేశారు. కేసుల దర్యాప్తు విషయంలో తప్పుదోవ పట్టించేందుకు నేరస్తులు సాంకేతికంగా కొత్తపద్ధతులను ఉపయోగిస్తున్న సందర్భంలో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అత్యాధునిక పరిజ్ఞానాన్ని ఈ శిక్షణా తరగతులు అందిపుచ్చుకోవాలని, కొత్తవిషయలను నేర్చుకోవాలని తెలియజేశారు. ఫోరెన్సిక్ సైన్స్ నందుగల అన్ని విభాగాలకు సంబంధించిన నిష్ణాతులైన వారితో ఈశిక్షణ ఏర్పాటుచేశామన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా నేరపరిశోధన సమయంలో ఆమోదయోగ్యమైన సాక్ష్యం, నేరప్రక్రియ యొక్క చట్టపరమైన ప్రమాణాలు పాటించాల న్నారు. డిఎన్ఎ విశ్లేషణ, వేలిముద్రలు, రక్తపుమరకల నమూనాలు, తుపాకీలు, బాలిస్టిక్స్, టాక్సికాలజి, మైక్రో స్కోపి, అగ్నిశిథిలాల విశ్లేషణ వంటి వాటిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సాక్షాధారాలు సేకరించి వాటిని భద్రపరచి నేరం చేసిన వ్యక్తికి శిక్షపడేలా ఈ శిక్షణాతరగతుల ద్వారా మంచి పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎస్‌పి సూచించారు. నంద్యాల సబ్‌డివిజన్ ఎఎస్‌పి మందజావళి, ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్, ఫోరెన్సిక్ సైన్స్ అసిస్టెంట్‌లు డా.ఎస్. అసీంబాష, డా.ఎం.కృష్ణ కుమార్‌రెడ్డి, జి.శ్యాం ప్రసాద్, కుమారస్వామిరెడ్డిలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు అవార్డు

**: రాష్ట్ర గవర్నర్ నుండి రెడ్ క్రాస్ అవార్డ్ అందుకున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




**కర్నూలు, మే 08, ప్రభాతవార్త :**
రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా రాష్ట్ర గవర్నర్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కు పురస్కారం లభించింది. 2023 24, 202425 సంవత్సరాల్లో బాపట్ల, కర్నూలు జిల్లాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అత్యుత్తమ సేవలందించిన సందర్భంగా గురువారం విజయవాడ రాజ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో గౌ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ స్టేట్ బ్రాంచ్ ప్రెసిడెంట్ శ్రీ అబ్దుల్ నజీర్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రెడ్ క్రాస్ అవార్డ్ అందుకున్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా గడచిన రెండేళ్లలో కర్నూలు, బాపట్ల జిల్లా లలో చేపట్టిన సేవలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. కర్నూలు, బాపట్ల జిల్లాల్లో రెడ్ క్రాస్ ద్వారా బ్లడ్ డొనేషన్ క్యాంపులు, ఆర్గాన్ డొనేషన్స్, మెడికల్ క్యాంపులు పల్స్ పోలియో, లెప్రసీ, ఎయిడ్స్ అవేర్నెస్ ర్యాలీలు, తదితర కార్యక్రమాలు నిర్వహించడాన్ని గవర్నర్ ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ను అభినందించారు.



# గ్రామాలలో.. చుక్క..చుక్కకు.. కిక్కు..!?

- ఆత్మకూరు ప్రాంతంలో ఉపందుకున్న బెల్టుషాపుల మాఫియా
- ప్రతి గ్రామంలో 3 నుంచి 5 బెల్టుషాప్‌లు విక్రయాలు
- నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వ్యాపారాలు
- మద్యం మాదే.. దందా మాదే..?



**మద్యం బాబులకు ప్రతి రోజు గ్రామాలలో చుక్క.. చుక్కకు.. కికెతూ పండుగలాగ జరుగుతుంది. ప్రభుత్వ నిబందనలకు విరుద్ధంగా బెల్టుషాప్‌ల విక్రయాలు ఆత్మకూరు ప్రాంతంలో ఉపందుకున్నా యని.. ప్రతి గ్రామంలో 3 నుంచి 5 బెల్టుషాప్‌లు ఏర్పాటు చేసుకొని అక్రమ వ్యాపారాలకు అడ్డగా మారిందని.. ఆశాఖల అధికారులు నిద్రమత్తులో ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.**

ఆత్మకూరు,మే07,ప్రభాతవార్త:
మద్యానికి బానిసలుగా మారీ యువత జీవితం చిన్న బిన్నంగా కొనసాగుతుందని చెప్పవచ్చు. ముఖ్యంగా వేసవిసెలవులు రావడంతో గ్రామాలలో మద్యం జోరులో యువత నిమగ్నమైయారంటూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో అక్రమ బెల్టుషాప్‌ల నిషేదంపై ఉక్కుపాదం మోపాల్సిన అధికారుల పర్యవేక్షణ కరువైందని చెప్పవచ్చు. కనీసం బెల్టుషాప్‌లు నిర్వహిస్తున్నారనే సమాచారం ఉన్నప్పటికి ఆ షాఫ్‌ల వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది మరో వైపు నాటుసారా విక్ర యాలు జోరుగా కొనసాగుతున్నాయి. రహస్యమైన ప్రదేశా లలో నాటుసారా తయారి కేంద్రాలను విచ్చలవిడిగా కొనసాగిసు ్తన్నట్లు విశ్వసనీయమైన సమాచారం. గత కొని రోజుల నుంచి ఆత్మకూరు ప్రాంతంలో నాటుసారా బెల్టుషాప్‌లపై ఆశాఖల అధికారులు దాడులు మరుచారని ప్రజలకు చర్చించుకుంటున్నారు. గ్రామాలలో అక్రమ మద్యం, బెల్టుషాప్‌ల నియంత్రించాల్సిన అధికారులే కనుచూపు మేర కనిపించడం లేదు. కేవలం నామకు మాత్రపు దాడులు చేసి చేతులు దులపుకుంటూ ఎవరి స్వలాబాల కోసం వారు ఉంటున్నట్లు తెలసింది. ముఖ్యంగా ఆశాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజు నాటుసారా నిర్మూలనపై దాడులు కొనసాగించి గ్రామీణ ప్రాంతాలలో బెల్టుషాప్‌ల నియంత్రణపై చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికి దాదాపు 2నెలలు కావచ్చిన్నప్పటికి ఒక బెల్టుషాప్‌పై కేసులు నమోదు కాలేదు. నాటుసారా స్థావరాలపై దాడులు జరగలేదు. కేవలం నామకవాస్తిగా దాడులు చేసి ఆశాఖ అధికారులు చేతులు దులుపుకుంటున్నట్లు సమాచారం. నల్లమల అటవీ ప్రాంతంలో ఆశాఖ అధికారులు ముఖ్యమైన ప్రదేశాలలో అన్వేషణ చేస్తే నాటుసారా బట్టీలు, బెల్లం ఊట నిల్వలు సారా తయారికి కేంద్రాలకు నిలయంగా ఆత్మకూరు ప్రాంతం నిలచిందని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆశాఖపై విమర్శలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా, బెల్టుషాప్‌లపై అడ్డకట్టే వేసే విదంగా నిద్రమత్తు **వీడుతారా లేదా అనే విషయాని వేచి చూద్దాం...!**
మద్యం మాదే... గ్రామాలలో బెల్టుషాప్‌ల దందా మాదే.. గ్రామాలలో బెల్టుషాప్‌లకు అక్రమ మద్యం సరఫరా చేస్తూ కాసుల వర్షంలో కక్కుర్తి పడుతున్న కొందరు వ్యాపారులు మద్యం మాదే.. గ్రామాలలో బెల్టుషాప్‌ల దందా మాదే అనే చందంగా మారిందని చెప్పవచ్చు. మద్యం నిషేదం అంటూ గొప్పలు చెబుకుంటూ కేవలం గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా అక్రమ మద్యం వ్యాపారాలు కొనసాగుతు న్నాయి. ఈవ్యాపారాల ముసుగులో తెలంగాణ, కర్నాటక ప్రాంతాలకు చెందిన అక్రమ మద్యం వ్యాపారం కొనసాగు తున్నట్లు రహస్యమైన సమాచారం. ముఖ్యంగా కర్నాటక రాష్ట్రానికి చెందని టెట్రా మద్యం డబ్బాలను జ్యూస్ బాటిల మాదిరిగా విక్రయాలు ఉపందుకున్నాయి. రాష్ట్రల సరిహద్దులో ఈ వ్యాపారం కొనసాగుతున్నట్లు సమాచారం. ఇదే తరహాలో గ్రామీణ ప్రాంతాలలో బెల్టుషాప్‌ల దందా ఉపందుకుందని పలువురు ప్రజానీకం చర్చించుకుంటున్నారు.
ఈ విషయంపై ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ ప్రభాతవార్త వివరణ కోరగా... ఎక్సైజ్ శాఖ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలైన నాటు సారా నిర్మలపై నిరంతరం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ తెలియజేశారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు ప్రజలు నాటు సారా విక్రయాలు బెల్ట్ షాపుల విక్రయాలపై సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ తెలియజేశారు

## వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీజ్వాలా నరసింహాస్వామి తిరుకళ్యాణం



**ఆళ్లగడ్డ, మే 8, ప్రభాతవార్త:**
ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిల క్షేత్రంలో వైశాఖ మాసాన్ని పురస్కరించుకొని వైశాఖ మాస నృసింహ జయంతి బ్రహ్మోత్సవం గురువారం ఎగువ అహోబిలంలో నృసింహ జయంతి బ్రహ్మోత ్సవాల్లో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీజ్వాలా నరసింహాస్వామికి నవ కలశ తిరుమంజనం, వాసంతిక పరిణయోత్సవం (తిరు కళ్యాణం) వైభవంగా నిర్వహించారు. ఈకళ్యాణంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పాల్గొని పట్టువస్త్రాలు సమరి ్పంచారు. ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్ తమ బృందంతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కళ్యాణానికి వచ్చిన చెంచు మహిళలకు, చెంచులకు, భక్తులకు ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ వస్త్రాలు పంపిణి చేశారు.



## బావిలో పడి బాలుడు మృతి

**ఎమ్మిగనూర్ రూరల్ మే 8 ప్రభాతవార్త:**



ఎమ్మిగనూరు మండలం రాళ్లదొడ్డి గ్రామం లో ప్రమాదవశాత్తు బావిలో పడి బాలుడు మృతి చెందిన ఘటన గురువారాము చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు బోయ రామకృష్ణ, అనసూయ దంపతుల కుమారుడు బోయ.శ్రీను 14 సంవత్సరాల ఈత కోసం వెళ్లిఅక్కడే ఫిట్స్ రావడం వలన ప్రమాదవశాత్తు బావి లో పడి మృతిచెందడం జరిగింది. పరిసర ప్రాంతాల్లో ప్రజలు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ ఎస్సై శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి పోస్టమార్టం నిమిత్తం యెమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి తరిలించారు.

## కాలువలో పడి బాలుడు మృతి

**ఎమ్మిగనూరు రూరల్ మే 8 ప్రభాత వార్త :**



ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ మాత్రాల తిమ్మప్ప కాలనీకి చెందిన శరత్ బాబు కుమారుడు రోహన్ 10 సంవత్సరాల ఈతకోసం వెళ్లి గుడెకల్ ఎస్ ఎస్ ట్యాంక్ దగ్గర కాలువ లో పడి ఊపిరి ఆడక చనిపోయినా సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే అక్కడ ఉన్నవారు పోలీసులకు సమాచారం తెలపగా సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన బాలుని పరిశీలిచి పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి



**ఆదోనిలీగల్, మే08, ప్రభాతవార్త;** మండలంలోని గణేకల్ గ్రామంలో బుధవారం రాత్రి బంగారయ్య(35) అనే వ్యక్తి రైలే ్వ ట్రాకు దాటుతుండగా రైలు ఢీకొన్న ప్రమాదంలో మృతిచెందినట్లు రైలే ్వ ఎస్ఐ గోపాల్ గురువారం తెలిపారు. బంగారయ్య ఇస్వీ-కుప్పగల్ రైలే ్వస్టేషన్ మధ్య కి.మీ. 523/23-24 వద్ద తన అన్న పొలంలో వేసిన కనకాంబరాల పంటకు నీరు పెట్టడానికి తెల్లవారుజామున 1;30 గంటల సమయంలో ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో తీవ్ర రక్త గాయాలపాలైన బంగారయ్య అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతునికి భార్య తాయమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైలే ్వ ఎస్ఐ తెలిపారు.

## శ్రీశైలక్షేత్రంకు స్టేట్‌బ్యాంకు శ్రీశైలశాఖ విరాళాలు

**శ్రీశైలంప్రాజెకు ్ట,మే08,ప్రబాతవార ్త**



శ్రీశైలక్షేత్రంకు స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా శ్రీశైలంశాఖా మేనేజర్ భగవాన్ ఒక ఆటోను పారిశుధ్య యంత్రసామాగ్రిని, క్షేత్రపరిదిలో పాగింగ్ చేసేందుకు రూ.3.10 లక్షల విలువగల ఆపి ఎక్స్‌ట్రా క్లాసిక్ ఆటోను, రూ.1లక్ష విలువ గల స్క్రబ్బింగ్ అండ్ డ్రైయింగ్ విషన్ను,రూ.1.65 విలువ గల లిట్టర్ పిక్కర్ విషన్ను,రూ.31,500 విలువ చేసే వ్యాక్యూమ్ క్లీనర్‌ను దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావుకు అందజేసారు.మొత్తం రూ.6,06,500/-ల విలువగల విరాళాలను దేవస్థానంకు అందజేసారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు డి.రాధకృష్ణ,కె.అయ్యన్న,దేవస్థానం సిబ్బంది,ఎస్.బి.ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌పై కోరం లేక వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

**- 11 గంటల వరకు ఉత్కంఠత తరువాత హైడ్రామా**
**- డియస్పీ పర్యవేక్షణలో భారీ భంధోబస్తు**

**నందికొట్కూరు మే 8,ప్రభాతవార్త:**
మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం క్షణం క్షణం ఉత్కంఠతతో హైడ్రామా నడిచి ఎట్టకేలకు కోరం లేక వీగిపోయింది. గత నెల 19న ఒక వర్గం కౌన్సిలర్లు చైర్మన్ సుధాకర్‌రెడ్డిపై ఆర్డీఓను కలిసి అవిశ్వాస తీర్మాన నోటీసు అందజేశారు అనంతరం జరిగిన పరిణామాలతో ఈ నెల 8వ తేదీన అవిశ్వాస తీర్మానానిక అన్ని సిద్ధం చేశారు. ఉదయం నుండే ఎనిమిది గంటల నుండే డియస్పీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద భారీగా భంధోబస్తు ఏర్పాటు చేశారు.



11 గంటలకు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య,అసమ్మతి కౌన్సిలర్లు 17 మంది, చైర్మన్ సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. 11.30 అవిశ్వాసం తీర్మానం కార్యక్రమం ఆర్డీఓ నాగజ్యోతి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ నిర్వహించారు. అవిశ్వాస తీర్మానానికి ఎమ్మెల్యే, 17 మంది సభ్యులు మాత్రమే ఉండడంతో కావలసిన సంఖ్యా కోరం లేదని ఒక 12 గంటలకు వాయిదా వేశారు. 12 గంటలకు కూడా తగిన కోరం లేనందున తీర్మానం వీగిపోయిందని ముగిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు దీంతో తీవ్ర ఉత్కంఠతకు తెరపడింది. మొత్తం సభ్యులు 29 మంది కౌన్సిలర్లు ఉండగా వైసిపి నుండి 21 మంది, 7 మంది స్వతంత్ర అభ్యర్థులు, టిడిపి నుండి ఒకే ఒక అభ్యర్థి గెలుపొందారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇందులో ఎం.పి. వర్గంలో 11 మది, ఎమ్మెల్యే వర్గంలో 16 మంది చేరారు. సొంత పార్టీలోనే చైర్మన్‌ను దిచేందుకు పూనుకోవడంతో అవిశ్వాస తీర్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బేబి, తహసిల్దార్ బి.శ్రీనువాసులు, డియస్పీ రామాంజినాయక్, సి.ఐ.లు ప్రవీణ్‌కుమార్డ్డి, సుబ్రమణ్యం, సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.



# కుప్పకూలిన.. అండర్ గ్రౌండ్ టన్నెల్ రోడ్డు

**- పరిశీలించిన కాటసాని**

**కల్లూరు, మే 8, ప్రభాతవార్త:**
కర్నూలు నగరంలో సూరత్-చెన్నై హైవే పనులు జరుగుతుండగా కర్నూలు అవుట్ రింగ్ రోడ్డు వద్ద అకస్మాత్తుగా కుప్పకూలిన అండర్ గ్రౌండ్ టన్నెల్ రోడ్డు. ఆ సమయంలో అక్కడ ఏవరు లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు. అయితే ఆ సమయంలో అవుట్ రింగ్‌రోడ్డు హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వాహనదారులు చాల ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, కాటసాని రాంభూపాల్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి త్వరగా పనులు పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను కోరారు.



## ముందే హెచ్చరించిన వార్త..!

**: కూలిన చెట్టు.. తప్పిన పెను ప్రమాదం..!**

**మిడుతూరు మే 8 ప్రభాతవార్త:**
ఊహించినట్లుగానే జరిగింది. బస్టాండ్ ఆవరణలో నిరంతరం రద్దీగా తిరిగే ప్రాంతంలో వేప చెట్టు కూలడానికి సిద్ధంగా ఉందని గతంలో వార్త ముందే హెచ్చరించింది. అది ఈరోజు నిజమైంది. కానీ ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. మండల కేంద్రమైన మిడుతూరులో గత సాయంత్రం ప్రశాంతంగా ఉన్న వాతావరణంలో మార్పు వచ్చి అరగంట పాటు గాలివాన బీభత్సం సృష్టించింది. పలుచోట్ల చెట్లు చెట్ల కొమ్మలు నేలకూలాయి. సమ్మర్ స్టోరేజ్ వద్ద చెట్లు పడిపోయి దాదాపు గంటకు పైగా ట్రాఫిక్ జామ్ అయింది. అదేవిధంగా ఎప్పుడు రద్దీగా ఉండే ప్రాంతం మిడుతూరు బస్టాండు. అక్కడ చుట్టూ విద్యుత్ తీగలు ఉన్నాయి. చాలా రోజులుగా చెట్టుకు తొర్రపడి రంధ్రం ఏర్పడి ఒకవైపు వాలి ఉంది. ఎప్పుడైనా ఈ చెట్టు కూలి ప్రమాదం జరిగే అవకాశం ఉందని పలువురు అనుకునేవారు. కానీ గాలి వాన బీభత్సానికి చెట్టు కూలిన ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. రద్దీగా ఉండి ఈ ప్రాంతంలో చెట్టుకు లే సమయానికి ఎవరు లేకపోవడం మంచిదైంది. దీంతో దాదాపు ఒక రోజంతా మిడుతూరు గ్రామంలో విద్యుత్కు అంతరాయం ఏర్పడింది, భవిష్యత్తులో ఇలాంటి చెట్లను ముందే గుర్తించి ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే ఏదైనా జరగవచ్చు.






# జంట హత్యల కేసులో.. జీవిత ఖైదు..!

**: వైసిపి నేత చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసు పై తీర్పు**
**: ll మందికి జీవిత ఖైదు ఐదుగురు నిర్దోషులు**
**: కోర్టు తీర్పు నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్తత పోలీస్ బందోబస్తు**

**కర్నూలు, మే 08, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లాలో జరిగిన జంట హత్యల కేసులో11 మందికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా న్యాయస్థానం గురువారం తీర్పునిచ్చింది. ఫ్యాక్షన్ నేపథ్యంలో జరిగిన ఈ జంట హత్యల కేసులో మొత్తం 19 మంది నిధులు కాగా.. 11 మందికి జీవిత ఖైదు విదిస్తూ... ఐదు మందిని నిర్దోషులుగా ప్రకటించింది. ముగ్గురు ఇప్పటికే మరణించారు. 2017 జరిగిన ఈ ఫ్యాక్షన్ లో రెండు రాజకీయ పార్టీలకు చెందిన వారు ఉండడం గమనార్హం. కాగా సదరు హత్య కేసులో నిందితులుగా ఉన్న ప్రముఖులను అప్పుడే తప్పించారని ప్రత్యర్థులు ఆరోపణలు చేస్తున్నారు. అదే క్రమంలో హత్య చేసిన వర్గానికి చెందినవారు అప్పుడే గ్రామం వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. వారి ఆస్తులను ప్రత్యర్థులు అనుభవిస్తున్నారు. వారిని తిరిగి గ్రామంలో చేర్చాలని ప్రభుత్వాలు, పోలీసులు ఎంతగా ప్రయత్నించినా సత్ఫలితాలు రాలేదు. జంట హత్యలలో ఒకరు పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి భర్త చెరుకులపాడు నారాయణరెడ్డి మరొకరు ఆయన అనుచరుడు బోయ సాంబశివుడు. బాధితుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మద్దికుంట వెంకటరెడ్డి వాదనలువినిపించారు.
2017 మే 21న రామకృష్ణాపురంలో వివాహానికి హాజరై వస్తుండగా కృష్ణగిరి సబ్ స్టేషన్ దగ్గర.. నారాయణరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. ప్రత్యర్థులు కాపుగాసి అతి కిరాతకంగా హత్య చేశారు. ఈ సంఘటనలో నారాయణరెడ్డి తో పాటు ఆయన అనుచరుడు బోయ సాంబశివుడు కూడా హత్యకు గురయ్యారు. ఆ ఘటనపై కృష్ణగిరి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 46/2017 కేసు నమోదు చేశారు. అందులో ఐపిసి147,148,302,109 సెక్షన్ లతో ఈ ఎస్ యాక్ట్ తో పాటు మరికొన్ని సెక్షన్ మేరకు అభియోగాలు నమోదు చేశారు. ఈ జంట హత్యల కేసులో 17 మంది నిందితులు కాగా ఒకరు మృతి చెందారు. ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు కూడా గతంలో నిందితుడిగా ఉండేవారు. అయితే అప్పట్లోనే ఆయన పేరును కోర్టు తొలగించింది. చెరుకులపాడు నారాయణ రెడ్డి, బోయ సాంబ శివుడు డబల్ మర్డర్ కేసులో కర్నూల్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ కోర్టు గురువారం తుది తీర్పును వెలువరించింది. తుది తీర్పు కావడంతో 16.మంది ముద్దాయిలు కోర్టుకు హాజరు అయినారు. నిందితుల జాబితా ఇలా ఉంది. ఏ వన్ రామాంజనేయులు ఎటు బోయ రామానాయుడు ఏ.1 రామాంజనేయులు, ఏ.2 బోయ రామనాయుడు, ఏ3 కురువ రామకృష్ణ , ఏ5 మబోయ బాలుడు, ఏ6 బోయ చిన్న ఏలప్ప, ఏ7 బోయ పెద్ద ఎల్లప్ప , ఏ8 బోయ వెంకటరాముడు, ఏ9 బోయ గంటల శ్రీను, ఏ10 చాకలి నారాయణ, ఏ11 రామాంజనేయులు, ఏ12 రామాంజనేయులు, ఏ13 పెద్ద బీషన్న , ఏ16 కురువ పెదయ్య , ఏ17 బోయ గిడ్డయ్య, ఏ18 బోయ గోపాల్, ఏ19చిన్నవెంకట్. సుదీర్ఘ కాలం విచా రణ అనంతరం 11 మందికి శిక్ష విధించింది కోర్టు.. సాక్షాధారాలు రుజువు కాకపోవడంతో ఐదుగురిని నిర్దోషులుగా ప్రకటించింది. ఇందులో ఏ 1, ఏ 3, ఏ 5, ఏ 9, ఏ 11, ఏ 13 లకు ఐపిసి 302 సెక్షన్ ప్రకారం జీవిత



ఖైదు విధించడంతోపాటు.. ఐపీసీ 148 సెక్షన్ మేరకు ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు... రూ.1000 జరిమానా విధించడం జరిగింది. ఏ 10, ఏ 16, ఏ 17, ఏ 18, ఏ 19 లను నిర్దోష లుగా కోర్టు తీర్పునిచ్చింది. కోర్టు తీర్పు నేపథ్యంలో 11 మంది దోషులను జైలుకు తరలిస్తున్నారు. తీర్పు అనం తరం చెరుకులపాడులో తొగట్చేడులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. ఈ నేపథ్యంలో పోలీసులను భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు తీర్పుపై.. కర్నూలు జిల్లా కోర్టు ఇచ్చిన సంచలన తీర్పు పట్ల దివంగత నారాయణరెడ్డి భార్య పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పందించారు. కోర్టు తీర్పుతో న్యాయస్థానాల పట్ల మరింత నమ్మకం పెరిగిందని చెప్పారు. కోర్టు ఇచ్చిన ఈ సంచలన తీర్పుతోనైనా తనలాంటి మరో మహిళకు అన్యాయం జరగకూడదని భావిస్తున్నట్లు తెలిపారు..



# అవుకులో ఉత్సవాలకు ముస్తాబైన భూలక్ష్మీ చెన్నకేశవస్వామి

**అవుకు, మే 8, ప్రభాతవార్త:** అవుకులో వెలసిన పురాతన భూలక్ష్మి శ్రీ చెన్నకేశవస్వామి తిరునాల మహోత్సవాలకు ముస్తాబైంది. అవుకులోని రాజవంశీయులైన చిన్నకృష్ణమ రాజు ఐదవ శతాబ్దంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. ప్రతి ఏడాది వైశాఖ మాసంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈదేవాలయంలో స్వామివారి మూలవీరాట్‌తో పాటు లక్ష్మీదేవి మూలవీరాట్ అమ్మవారు కూడ ఉన్నారు. నేడు శుక్రవారం నుండి 17వ తేది వరకు బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలోని భక్తులందరికి కూడ కొలిచినవారి కొంగుబంగారంగా నిలిచి వారికోర్కెలను తీరుస్తారని నమ్మకం గ్రామప్రజల్లో ఉంది. నేడు ధ్వజరోహానం, అంకురార్పణం కార్యక్రమాలతో ప్రారంభం అవుతుంది. 10వ తేది శనివారం ఉదయం 8 గంటల నుంచి 8.45 నిమిషాలలోపు స్వామివారి



తిరుకళ్యాణమహోత్సవం నిర్వహిస్తారు. ఈకళ్యాణమహోత్సవంలో రాష్ట్ర, రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులతో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాల బియ్యం, మంగళసూత్రం సమర్పిస్తారు. ఈకళ్యాణోత్సవంలో వారు పాల్గొననున్నారు. అదేరోజు రాత్రి స్వామివారు హనుమంతు వాహనంపై ఊరేగిస్తారు. 11వ తేది ఆదివారం సింహవాహనం, 12 సోమవారం శేషవాహనంపై స్వామివారిని గ్రామోత్సవం నిర్వహిస్తారు. 13 మంగళవారం ఉదయం శ్రీమతి కాసుల మహానందతని ధర్మించే బ్రహ్మణులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేరోజు రాత్రికి స్వామివారి గరుడోత్సవం నిర్వహిస్తారు. ఈగరుడోత్సవం వెంట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. 14న బుధవారం ధ్వజరోహణం, 15న గురువారం సాయంత్రం రథోత్సవం పోవుట, 16న శుక్రవారం సాయంత్రం రథోత్సవం, తేరు వెనుకకు లాగుట ఈ తేదిల్లో రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 17న వసంతోత్సవంతో పాటు బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ముగుస్తాయి.

## గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్



**బనగానపల్లె, మే 8, ప్రభాతవార్త:** పట్టణంలోని బనగానపల్లె శాఖ గ్రంధాలయం నందు సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా స్కూల్ విద్యార్థులు హాజరయ్యారు. గ్రంధాలయ అధికారి జలాల్ బషీర్ అహమ్మద్ పర్యవేక్షణలో గురువారం నిర్వహించారు. వారికి విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు ఎం శ్రీరాములు విశ్రాంత గణిత ఉపాధ్యాయులు జిఎం నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే కర్నూలు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కె ప్రసాద్ పాల్గొన్నారు, ఈసందర్భంగా జిల్లా గ్రంధాలయ ప్రధాన కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు గ్రంధాలయాన్ని సందర్శించి రోజు వారిగా మీరు చదివిన విషయాలను ఒక పుస్తకంలో చేసుకుంటూ ఉండాలన్నారు. ఈగ్రంధాలయంలో లభించే పుస్తకాల ద్వారా పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు. పిల్లలు భవిష్యత్తులో మంచిగా ఎదగాలని ఆయన అకాంక్షించారు. వారు పిల్లలతో ముచ్చటిస్తు వారు అడిగిన వాటికి సంతృప్తి సమాధానంతో ఆనందం వ్యక్తం చేశారు.

## హౌసింగ్ లబ్దిదారుల నిర్మాణాల సమీక్ష



**బనగానపల్లె, మే 8, ప్రభాతవార్త:**

ఇంటి నిర్మాణాలు మొదలుపెట్టిన లబ్దిదారులందరు పిఎం-1పాయింట్‌కు సంబంధించి గతంలో బేస్‌మెంట్ దశలో ఉండి ఇల్లునిర్మించుకొని లబ్దిదారులందరిని కూడ త్వరగా ఇళ్లు పూర్తిచేసుకోవాలని ఎంపీడిఓ వి వెంకటరమణ, తహశీల్దార్ బత్తుల నారాయణరెడ్డి, హౌసింగ్ డిఈ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హౌసింగ్ డిఈ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ సచివాలయం పరిధిలోని లబ్దిదారుల జాబితాను రివ్యూచేసి లబ్దిదారులందరు త్వరగా ఇళ్లు పూర్తిచేసేలా లబ్దిదారులందరికి తెలియజేయాలని ఆయన చెప్పారు. అదేసమయంలో ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు అదనంగా అడిషనల్ అమౌంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 3 లక్షల గృహ ప్రవేశాలు అనేది మే 31న పూర్తిచేసి జూన్ మొదటి వారంలో గృహప్రవేశాలను రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ ఏఈ బాలచంద్రుడు, వర్కుఇన్‌స్పెక్టర్లు, డిజిటల్ అసిస్టెంట్‌లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## అదనపు నిధులు విడుదల అవుతున్నాయి నిర్మాణాలను పూర్తి చేసుకోండి

**గోనెగండ్ల, మే, 8, ప్రభాతవార్త**

గతంలో హౌసింగ్ స్కీం కింద మంజూరై సగంలో నిలిచి పోయిన ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అదనపు నిధులను విడుదల చేస్తుంది ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని జిల్లా హౌసింగ్ పీడీ చిరంజీవి కోరారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కేజీబీవీ పాఠశాల దగ్గర ఉన్న హౌసింగ్ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. గత ప్రభుత్వంలో మండలంకు ఎన్ని ప్రభుత్వ గృహాలు మంజూరు అయ్యాయి. అందులో ఎన్ని నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని ఆయన మండల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గోనెగండ్ల మండలంకు 1176 గృహాలు మంజూరు అయ్యాయని అందులో 443 గృహాలు నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. మిగతావి పలు రకాల స్టేజిల దగ్గర నిలిచిపోయాయని తెలిపారు. ఇళ్లు మంజూరైన లబ్దిదారునికి ప్రభుత్వ నిర్మాణం కోసం రూ.1.80లక్షలు మంజూరు అయ్యేయని అయితే ఆ పాత బిల్లుతో పాటు అదనంగా బీసీ, ఎస్సీ లకు మరో రూ.50వేలు, ఎస్టీలకు రూ.75 వేలు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైె మండలంలో ఉన్న ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని మండల హౌసింగ్ సిబ్బందిని పీడీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ ప్రసాద్, ఎంపీడీవో మణిమంజరి, హౌసింగ్ ఏఈ షేక్షావలి, సిబ్బంది పాల్గొన్నారు.



## కటారుకొండకు బి.సి హాస్టల్ మంజూరు చెయ్యండి



**క్రిష్ణగిరి, మే8, ప్రభాతవార్త**

మండల పరిదిలోని కటారుకొండ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విధ్యార్థి, విద్యార్థినీ లకు హాస్టల్ వసతి కల్పించాలని టి.డి.పి మండల అధ్యక్షుడు కటారుకొండ మద్రిశ్రీరాములు గురువారం రోజు బి.సి సంక్షేమశాఖ మంత్రి సవితగారిని కలిసి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ చొరవ వలన ఆయన ఆదేశాల మేరకు మంత్రి గారిని కలిసి విన్నవించడం జరిగిందన్నారు. ఈ పాఠశాలలో చుట్టుప్రక్కల గ్రామాల విధ్యార్థులు అధిక సంఖ్యలో విద్యను నభ్యసిస్తున్నారు. వీరు ప్రతి రోజు నడిచి రావాలంటే అనేక వ్యయ ప్రయాసలకు ఇబ్బందులకు గురిఅగుచున్నారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోవడంతో మంత్రి దృష్టికి తీసుకొని వచ్చి విన్నవించడం జరిగిందన్నారు. మంత్రిగారు సానుకూలంగా స్పందించి త్వరలోనే సాక్షన్ చేస్తామన్నారు.

## గ్రంథాలయంలో పుట్టినరోజు వేడుకలు

- గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వరరెడ్డి



**గడివేముల, మే08, ప్రభాతవార్త;** గడివేములలోని గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా కరిస్మా అనే విద్యార్థినికి స్థానిక గ్రంథాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజూ గ్రంథాలయంలో పుస్తకాలు చదివించడం, డాన్స్, చెస్ మరియు గేమ్స్, పాటలు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


## బెలూం గుహలు



**కొలిమిగుండ్ల, మే 8, ప్రభాతవార్త:** బెలూం గుహలు ఆంధ్రప్రదేశ్ రాయలసీమలోని నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. భారత ఉపఖండంలో మేఘాలయ గుహల తరువాత ఇవే రెండవ అతిపెద్ద గుహలుగా భావిస్తున్నారు.

ఇప్పుడు కనుమరుగైన చిత్రావతి నది వల్ల నిత్యం ఉండే భూగర్భ జలాల ప్రవాహం వల్ల కొన్ని వేల సంవత్సరాల కాలంలో సహజంగా ఏర్పడిన గుహలు ఇవి. ఇవి ఎర్రమల ప్రాంతంలోని సున్నపురాతి నిల్వలలో ఏర్పడిన గుహల సముదాయంలో భాగం. ఈ సముదాయంలోని మరి కొన్ని గుహలు బిళ్ళ సురగం, సన్యాసుల, యాగంటి, యెర్రజరి, ముచ్చట్ల చింతమాను గుహలు ఒక అంతర్జాతీయ పర్యాటక ప్రదేశంగా అలరారే ప్రత్యేకతలు ఎన్నో బెలూం గుహల సొంతం. పొడవైన సొరంగమార్గాలు, జాలువారే శిలాస్ఫటికాలు, రకరకాల శిలాకృతులు, అడుగడుగునా అబ్బురపరిచే అద్భుతాలు బెలూం గుహల ప్రత్యేకత. ముఖద్వారం కంటే 46 మీ. లోతున ఉండే పాతాళగంగ ఈ గుహల్లోకెల్లా లోతైన ప్రదేశం ఈ గుహల మొత్తం పొడవు 3,229 మీ.

బెలూం గుహలు పది లక్షల సంవత్సరాల క్రితం ఏర్పడినవని నిపుణుల అభిప్రాయం. సా.శ..పూ. 4,500 సంవత్సరాల ప్రాంతంలో అక్కడ మానవుడు నివసించినట్లు గుహల్లో లభించిన మట్టిపాత్రల ద్వారా తెలుస్తోంది. 1884లో మొదటిసారిగా రాబర్ట్ బ్రూస్ ఫూట్ అనే ఆంగ్లేయుడు బెలూం గుహల ఉనికి గురించి ప్రస్తావించాడు. తరువాత దాదాపు ఒక శతాబ్దం వరకు వాటి గురించి ఎవరి ద్వారా ప్రస్తావన జరగలేదు. 1982లో డేనియల్ గెబావర్ నాయకత్వంలో గుహలకు సంబంధించిన జర్మన్ నిపుణుల బృందం వీటిని సందర్శించి, పరిశీలించింది. బెలూం గుహల ఉనికి గురించి ఈ బృందం ద్వారానే బయటి ప్రపంచానికి ప్రముఖంగా తెలిసిందని చెప్పవచ్చు. ఈ బృందానికి రామస్వామిరెడ్డి, చలపతిరెడ్డి, మద్దులేటి అనే ముగ్గురు స్థానికులు సహకరించారు. 1988లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీన్ని రక్షిత స్థలంగా ప్రకటించింది. 2002 ఫిబ్రవరి నుంచి బెలూం గుహలను సందర్శించడానికి ప్రజలను అనుమతించారు. అప్పటినుంచి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఈ గుహలను, చుట్టుప్రక్కల ప్రాంతాలను అభివృద్ధి పరుస్తోంది. 1985లో బెలూం గుహలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనపరచుకుంది. 1999లో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ అధీనంలోకి వచ్చిన ఈ గుహలలో పర్యాటకుల కోసం 1.5 కిలోమీటర్ల దూరం వరకు సిమెంట్, స్లాబ్ రాళ్ళతో నడవటానికి అనుకూలంగా దారి నిర్మించారు.



## సమావేశ భవనం ప్రారంభం



**గూడూరు, మే 8, ప్రభాతవార్త :**
గూడూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్మించిన సమావేశ భవనాన్ని వైద్యాధికారులు నాగ ప్రసాద్, షఫియా బేగంలు ప్రారంభించారు. ఈ సమావేశ భవనాన్ని వైద్య బృందం, సిబ్బంది సహాయ సహకారాలతో సమావేశ భవనాన్ని నిర్మించుకున్నారు. ఈ భవన నిర్మాణానికి సహకిరించిన సిబ్బందిని వైద్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రామక్రిష్ణారెడ్డి, రాఘవయ్య, సుబ్బయ్య, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీల్లో విజేత కొత్తకోట, మల్యాల వృషబాలు



**క్రిష్ణగిరి, మే8, ప్రభాతవార్త :** మండల పరిదిలోని అమకతాడు గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన న్యూ కేటగిరి ఎద్దుల పందెం పోటీల్లో డోన్ మండలం కొత్తకోట గ్రామానికి చెందిన గుర్నాద్, మల్యాల గ్రామం షేక్‌మున్నా చెందిన ఎద్దులు 5500 మీటర్లు లాగి మొదటిస్థానంలో నిలిచాయి. రెండవస్థానంలో రేమట గ్రామానికి చెందిన చిన్న గిడ్డయ్య నాయుడుకు చెందిన ఎద్దులు నిలిచాయి. మూడవస్థానంలో జక్కిలేరు గ్రామానికి చెందిన రషీద్, రుద్రవరం గ్రామానికి చెందిన గోపాల్‌గౌడు ఎద్దులు నిలిచాయి. నాలుగవ స్థానంలో రాజోలి మండలం పచ్చర్ల గ్రామానికి చెందిన సతీష్‌కుమార్‌రెడ్డి ఎద్దులు నిలిచాయి. ఐదవస్థానంలో అనంతపురం జిల్లా సోములదొడ్డి గ్రామానికి చెందిన తోటవీరశేషారెడ్డి ఎద్దులు నిలిచాయి. గెలుపొందిన ఎద్దుల యజమానులకు రూ40వేలు, 30వేలు, 20వేలు, 10వేలు, 5వేల రూపాయల బహుమతులను దాతలు, ఉత్సవ కమీటీసభ్యులు అందజేశారుఈ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమంను నిర్వహించారు.

## ముందస్తు దోమల నివారణ కార్యక్రమం



**చాగలమర్రి, మే 8, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన చాగలమర్రి కస్తూరిభా గాంధీ గురుకుల విద్యాలయం బాలికల వసతి గృహము నందు గురువారం ముందస్తు దోమల నివారణ కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ సబ్‌సెంటర్ ఆఫీసర్ శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దోమల వృద్ధిని అరికట్టేందుకు సూపర్‌మైత్రిన్ 5శాతం మందును పిచికారి చేసి పరిసరాల్లో చల్లుకునే విధానంపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ మందు పిచికారి చేయడం వలన ఆరునెలల వరకు దోమల అభివృద్ధిని అరికట్టవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెబివిపి ప్రత్యేక అధికారి సునీత, హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, హెల్త్‌అసిస్టెంట్ మనోహర్, రాముడు, ఆరోగ్యకార్యకర్తలు గార్లెట్, లీలావతిదేవి, పుష్పలత, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి గ్రస్తులకు చెప్పులు పంపిణీ



**చాగలమర్రి, మే 8, ప్రభాతవార్త**
మండలంలోని మద్దూరు, పెద్దవంగలి, చాగలమర్రి గ్రామాల్లో కుష్టువ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం మంజూరుచేసిన మైక్రోసుసెల్యులార్ రబ్బర్‌బెల్టు చెప్పులను పిహెచ్‌సి వైద్యులు ఇమ్రాన్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టువ్యాధి గ్రస్తులకు కాళ్లకు స్పెషల్ లేకపోవడం వలన పాదాలకు పుండ్లు కాకుండ ఉండేందుకు ఎన్సీఆర్ చెప్పులను రెండు జతలు ప్రభుత్వం ఉచితంగా మంజూరుచేసిందన్నారు. జిల్లా కుష్టు, ఎయిడ్స్, క్షయవ్యాధి గ్రస్తుల ప్రత్యేక అధికారి నంద్యాల వారి ద్వారా సరఫరా చేశామన్నారు. బెల్ట్‌చెప్పులు కాళ్ల నుంచి జారిపోకుండ ఉండేందుకు వీలుగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియ ప్రారంభం



**కొత్తపల్లె, మే 8, ప్రభాతవార్త:**
మండలంలోని ముసలిమడుగు గ్రామంలో గురువారం మండల సర్వేయర్ అనుషా, సర్పంచ్ శివపురం జమీలాభి ఆధ్వర్యంలో భూ రీ సర్వేలో భాగంగా గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూ రీ సర్వే ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియ ద్వారా పొలాలు ఉన్న రైతులకు నోటీసులు జారీచేసి కొలతలు వేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే 20 ఎకరాలకు నోటీసులు జారీచేశామన్నారు. రైతులందరు భూ సర్వే సహకరించి వారి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విఆర్వో రామసుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం



**మంత్రాలయం, మే 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న మారుతి ఇస్పాట్ ఫ్యాక్టరీ నుండి రైతులకు నా య్యయం జరిగేలా చూస్తామని జిల్లా పొల్యూషన్ కంట్రోల్ ఈఈ(ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) ఆర్.వి.కిషోర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఫ్యాక్టరీ చుట్టుప్రక్కల ఉన్న రైతులతో మాట్లాడారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి అమర్‌నాథ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైతులను విచారణ చేశారు. ఫ్యాక్టరీ చుట్టుప్రక్కల ఎంతమంది రైతులకు చెందిన ఎన్ని ఎకరముల భూములు ఫ్యాక్టరీ కాలుష్యం బారిన పడుతున్నాయి, ఎంతమేరకు రైతులు నష్టపోతున్నారు తదితర వివరాలను సేకరించారు. ఈ పొల్యూషన్‌తో రైతుల భూములే కాక మనుష్యులు కూడా అనారోగ్యాలకు గురవుతున్నట్లు రైతులు అధికారుల దృష్టికి తెలియజేశారు. రైతులు సాగుచేసిన ప ంటలు ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడం లేదని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అనంతరం సూగూరు గ్రామంలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యా ంకును పరిశీలించారు. ఇందులోని తాగు నీరుకూడా కాలుష్య ప్రభావంతో కలుషితం అవుతున్నట్లు రాబడిన ఫిర్యాదు మేరకు ట్యాంకును పరిశీలన చేశారు. తగిన నివేదిక తయారుచేసి కలెక్టర్‌కు పంపుతామని వారు తెలియజేశారు. వీరివెంట రైతులు కృష్ణమోహన్‌రెడ్డి, నరి స రెడ్డి, నవకోటి నారాయణ తదితరులు ఉన్నారు.

## పుస్తకాలు మంచి నేస్తాలు

**– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**



**పగిడ్యాల, మే 8, ప్రభాతవార్త :** పుస్తకాలు మంచి నేస్తాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గురువారం వేసవి పునశ్చరణ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ పుస్తకాలు మంచి నేస్తాలనీ, ఒక మంచి పుస్తకము మంచి మిత్రుడితో సమానమన్నారు. కావున విద్యార్థులు పుస్తకాలతో ఎక్కవకాలం గడిపినచో విద్యార్థులు మంచి విజ్ఞాన వంతులవుతారన్నారు. " చెడపకురా చెడెదవు" కత్తికన్న కలం మిన్నా " విద్యామూడోకన్ను లాంటిదన్నారు. మంచి పనికి మించిన పూజలేదనీ మొదలగు శూక్తులను గ్రంథాలయ అధికారిణి విద్యార్థులకు చదివి వినిపించారు. పంచతంత్ర కథలలోని " పాము స్వభావం" అనె కథను విద్యార్థులచేత చదివించి దానిభావమును గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్‌పై సమీక్షా సమావేశం

**రుద్రవరం, మే 8, ప్రభాతవవార్త**



మండలకేంద్రమైన రుద్రవరంలోని మండల పరిషత్ సమావేశ భవనం నందు గురువారం గృహనిర్మాణశాఖ, ప్రధానమంత్రి సూర్య ఘర్‌పై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ డిఇ నాగరాజు, ఇంచార్జి ఎంపిడిఓ కె.సుబ్రమణ్యం, డిప్యూటీ తహశీల్దారు, ఎలక్ట్రికల్ ఎఇ, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్‌వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ రెడ్ క్రాస్‌డే సందర్భంగా ప్రభుత్వఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్డు పంపిణీ



**నంద్యాల, మే 8, ప్రభాతవార్త ప్రతినిధి**

వరల్డ్ రెడ్ క్రాస్‌డే సందర్భంగా నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిఇలో గురువారం పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిహెచ్‌ఎస్ డా.జఫ్రుల్లా పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, మేనేజింగ్ కమిటీ సభ్యులు ఉస్మాన్‌బాష, మండలచైర్మన్ నాగేశ్వరరెడ్డి, రెడ్‌క్రాస్‌సభ్యులు శ్రీను, డిఎఫ్ఓ సమీ, తదితరులు పాల్గొన్నారు. ముందుగా రెడ్‌క్రాస్‌ఫౌండర్ జాన్ హెన్రీ దున్యాంట్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిహెచ్‌ఎస్ జఫ్రుల్లా మాట్లాడుతూ అపత్కాల సమయంలో అన్నివేళలా ముందుడేది రెడ్‌క్రాస్‌సొసైటీ అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు రాజకుమారి గనియా ఆధ్వర్యంలో బ్లడ్‌స్టోరేజి సెంటర్‌ను ప్రారంభించారని తెలిపారు. పేదలకు సేవచేయడం శుభపరిణామని, రెడ్‌క్రాస్‌సేవలను ఆయన అభినందించారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయంలో రాణించాలి

**– మండల వ్యవసాయాధికారి హేమసుందర్‌రెడ్డి**




**గడివేముల, మే08, ప్రభాతవార్త;** రైతులు ప్రకృతి వ్యవసాయంలో రాణించేలా చూడాలని మండల వ్యవసాయాధికారి హేమసుందర్‌రెడ్డి అన్ననరు. గురువారం మండలంలోని గని గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామసభ నిర్వహించారు. ఇందులో ఖరీఫ్ సీజన్‌లో తొలకరి వర్షాలకు ముందు నవధాన్యాలు సాగుతో పొల్నాన కప్పి ఉంచడం గురించి, ఉపయోగాల గురించి రైతులకు తెలియజేశారు. మండలానికి 1027 కౌలుకార్డులు మంజూరయ్యాయని, అర్హత కలిగిన పొలం లేని ప్రతి రైతు ఆర్‌ఎస్‌కే సిబ్బంది, వీఆర్వోలను సంప్రదించి తమ ఆధార్‌ను సమర్పించి యజమాని అంగీకారంతో అంగీకరా పత్రాన్ని సమర్పించాలన్నారు. రైతులు కౌలుకార్డులు పొందాలన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ 2025 సంవత్సరానికి సంబంధించిన విధి విధానాలు వచ్చాయన్నారు. త్వరలోనే అర్హులైన రైతులకు పథకం అందుతుందన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. అలాగే రైతులు భూసార పరీక్షలను తప్పనిసరిగా చేయించుకోవాలన్ననరు. భూసార పరీక్షల ద్వారా పొలంలో ఏ పంట వేయాలో తెలుస్తుందన్ననరు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మారెళ్ళ గ్రామంలో ఉచిత కంటి పరీక్షలు



**తుగ్గలి, మే 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మారెళ్ళ గ్రామంలో పత్తికొండ నియోజ కవర్గం శాసనసభ్యులు కె.ఈ.శ్యాంకుమార్ ఆదేశాల మేరకు సుశీల నేత్రాలయం వారి సహకారంతో ఉచిత కటి వైద్య పరీక్ష శిబిరం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ తోట చంద్రశేఖర్, డాక్టర్.జయంతి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మారెళ్ళ మాజీ ఎం.పి.టి.సి. వెంకటరాముడు, సీనియర్ నాయకులు దేవరింటి వెంకట్రామడు, మగ్రి శంకర్ బెల్లకిట్ట, మద్దయ్య, ధనుంజయ, మహేంద్ర తదివరులు పాల్గొన్నారు.

## తెర్నేకల్‌లో మద్యం దుకాణం పరిశీలన

**– నిబంధనల మేరకే మద్యం దుకాణం ఏర్పాటు**

**– ఎక్సైజ్‌శాఖ ఎస్ఐ సాయిప్రవీణ్**

**దేవనకొండ, మే08, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నేకల్ గ్రామంలోని మద్యం దుకాణాన్ని గురువారం పత్తికొండ డివిజన్ ఎక్సైజ్‌శాఖ ఎస్ఐ సాయిప్రవీణ్ పరిశీలించారు. మద్యం దుకాణాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే పాఠశాలకు, బాలుర వసతి గృహానికి వంద మీటర్ల దూరంలో మద్యం దుకాణం ఏర్పాటు కాబడి ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లేదని స్పష్టం చేశారు. మద్యం దుకాణం యజమానులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా

**గడివేముల, మే08, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ నాగమద్దమ్మ అధ్యక్షతన జరగాల్సి న సర్వసభ్య సమావేశం కోరం లేక శుక్రవారానికి వాయిదా పడినట్లు ఎంపీడీఓ వాసుదేవగుప్త తెలిపారు. శుక్రవారంనాడు ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశనికి మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, మండలంలోని అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని కోరారు. మండలస్థాయి అధికారులు అందరు కూడా తమ శాఖ యొక్క ప్రగతి నివేదికలతో రావాలన్నారు.


## ర్యాలి నిర్వహించిన నాయకులు



**శ్రీశైలంప్రాజెక్టు, మే08, ప్రబాతవార్త**

దేశంలో యుద్ధగంటలు మోగాయి. పహెల్గాంకు ప్రతీకారంగా పాక్‌లోని ప్రదానమైన తొమ్మిది ఉగ్ర శిభిరాలన భారత్ నేలమట్టం చేసింది. భారత సైనిక చర్యపై దేశవ్యాప్తంగా సంబారాలు జరుగుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ పై భారత్ సత్తాచాటింది. ఈనేపథ్యాంలోనే గురువారంనాడు సాయంత్రం శ్రీశైలంప్రాజెక్టు సుండిపెంటలో తేదేపా ఆద్వర్యంలో సుండిపెంట బస్టాండు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారతదేశ సైనికులు ఉగ్రవాద ఎశిబిరాలను మట్టుబెట్టిన ఘటనపై సంగిభావ ర్యాలిని నిర్వహించారు. ఈ ర్యాలిలో ప్రజాసంఘాలు, అయా రాజకీయ పార్టిలు, స్థానికులు పాల్గోన్నారు. జాతీయ జెండాను చేతబూని దేశం గర్వించేలా పాక్ కుట్రలను తిప్పకొడుతున్న సైనికులకు జేజేలు పలికారు. పాకిస్తాన్ డౌన్‌డౌన్ అంటూ, జై భారత్‌మాత్‌కి జై అంటూ నినాదాలు చేసారు. శత్రుదేశం దాడిని ఎదుర్కునేందుకు భారతదేశ యువత ముందుంటుందని పేర్కన్నారు. కాలనీలో పెద్ద సంఖ్యాలో ర్యాలిని నిర్వహించారు. ఈ ర్యాలి కార్యక్రమంలో తేదేపా సుండిపెంట నాయకులు అడుసుమల్లి సుబ్బారావు, జంకె రామసుబ్బారెడ్డి, ఉమా మహేశ్వర్‌రావు, గాధం మల్లేష్, నజీర్, రూపర్స్, ప్రవిణ్‌తేజ సుభాన్ తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో మాజీ టిటిడి సభ్యులు



**మంత్రాలయం, మే 8, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి గురువారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, సర్పంచ్ భీమయ్య, రిటైర్డ్ తహశిల్దార్ వర్మ తదితరులు ఉన్నారు.

## 13న జిల్లా స్థాయి చదరంగం పోటీలు

**నంద్యాల టెక్కె, 08 మే, ప్రభాతవార్త:** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చదరంగం పోటీలు ఈనెల 13వ తేది మంగళవారం నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జి.రవికృష్ణ, రామసుబ్బారెడ్డిలు తెలిపారు. రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నిర్వహించే ఈపోటీలు నంద్యాలలోని శ్రీరామకృష్ణ విద్యాలయంలో ఉదయం 9గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. 11 సంవత్సరాల లోపు బాలబాలికలకు వేర్వేరు విభాగాలలో చదరంగం పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈనెల 12వ తేది సాయంత్రం 6గంటలలోపు ఏపీ చెస్ వెబ్‌సైట్‌లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 24, 25తేదిలలో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొంటారని, ఇతర వివరాల కోసం 9010451585 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, మే08, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా(సర్కారీ సేవగా)ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తా త్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతీ. అందుకే ఈ వృక్షాన్ని దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.


## పహల్గమ్ ఉగ్రదాడికి సమాధానమే సిందూర్ అపరేషన్



**కర్నూలు హాస్పిటల్, మే 8, ప్రభాతవార్త:** పహల్గమ్ ఉగ్రదాడికి సమాధానంగా జరిగిన అపరేషన్ సిందూర్ మన దేశ శక్తి సామార్థ్యాలను మన సైన్యం పరాక్రమాన్ని ప్రపంచానికి చాటిందని ఉగ్రదాడికి వ్యతిరేకంగా పోరాడేందుకు భారత సైనా ్యనికి మద్దతుగా దేశం మొత్తం అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ కర్నూలు ఐటిడిపి అసెంబ్లీ అధ్యక్షులు పేర్కొన్నారు.

## పేదల ఇళ్ల నిర్మాణాలకు అదనపు సాయం

**– ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్**



**చాగలమర్రి, మే 8, ప్రభాతవార్త :** అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసేందుకు ప్రభుత్వం అదనపు ఆర్థికసాయాన్ని అందిస్తున్నదని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం చాగలమర్రి పట్టణంలోని కుంచిపురి ఎరుకలికాలనీలోని ప్రభుత్వ గృహాల లబ్దిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ లే అవుట్లలో అసంపూర్తిగా ఉన్న గృహనిర్మాణాలను పూర్తిచేసేందుకు ప్రభుత్వం బిసి, ఎస్‌సిలకు రూ.50వేలు, ఎస్‌టిలకు రూ.75వేలు, చెంచులకు రూ.లక్ష అదరపు ఆర్థికసాయాన్ని మంజూరు చేసిందన్నారు. లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఎంపిడిఓ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోజ్, హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ ఓబులేసు, ఇంజనీరింగ్ సహాయకులు కృష్ణనాయక్, కోటి, నరేష్‌లు పాల్గొన్నారు.

## ధనంజయరెడ్డి ఇంటిలో తనిఖీలు చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమే

**హొళగుంద ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన**

**హొళగుంద మే 8, ప్రభాతవార్త:** సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయ రెడ్డి ఇంట్లో పోలీసులు ఎలాంటి నోటీసులు యివ్వకుండా సోదాలు నిర్వహించడం, బాదకరమైన విషయం ఏపీయూడబ్ల్యూజే సంఘం నాయకులు సిహెచ్ నాగరాజ్ అమీర్ సాబ విరుపాక్షి నాగప్ప రవి కే నాగరాజ్ ముధస్సిర్ మహేష్ గౌడ్ సంజయ్ లు అన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో రిసర్వర్ డిప్యూటీ తాసిల్దార్ ముకుందరాకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే సంఘం నాయకులు మాట్లాడుతూ జాతీయ దిన పత్రికలో ఎడిటర్ విధులను నిర్వహిస్తున్నా ధనంజయ్ రెడ్డిపై ఇటువంటి సోదాలు నిర్వహించడం ప్రత్రికా స్వేఛ్ఛను భంగం కలిగించే విధంగా ఉందడంతో హోళగుంద ఏపీయూడబ్ల్యూజే సంఘం అధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తుందన్నారు పాత్రికేయులను భయపెట్టడానికి మాత్రమే పోలీసులు ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నట్లు తాము భావిస్తున్నామని యూనియన్ నాయకులు ప్రకటనలో పేర్కొన్నారు. ఒక ప్రముఖ పత్రికా సంపాదకుని ఇంటిలో సోదాలు జరపాలని పోలీసులు భావించి ఉంటే ముందుగా నోటీసు ఇచ్చి ఉండాల్సి ందని, పెద్ద సంఖ్యలో పోలీసులు ఇంటిలో చొరబడిన తీరు గర్హనీయమని యూనియన్ నాయకులు ఆక్షేపించారు. ప్రభుత్వ పెద్దలకు సాక్షి యాజమాన్యంపై ఉన్న రాజకీయ వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు సాక్షి జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు భావించాల్సి వస్తున్నదని, ఇలాంటి ధోరణి భావ్యం కాదని, సాక్షి పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయించడం, సంపాదకుని ఇంటిలో సోదాలు చేయడం పాత్రికేయులను భయభ్రాంతులకు గురి చేయడానికేనని యూనియన్ నాయకులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల అత్యుత్సాహాన్ని నియంత్రించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే, ఐ.జే.యూ నేతలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## భూసార పరీక్షలకు నమూనాను సేకరణ చేయండి



**హొళగుంద మే 8, ప్రభాతవార్త:** భూసార పరీక్షలకు నమూనాను సేకరణ చేయండిఅన్ని గ్రామాల ఎస్.కె ల సిబ్బంది తో, మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ వారి అధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అందరు ఆర్.ఎస్.కె సిబ్బంది తమ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల గ్రామాల పరిధిలో భూసార పరీక్షలకు సంబంధించిన శాంపిల్స్ కలెక్షన్ చేసి, వ్యవసాయ అధికారి వారి కార్యాలయంలో అందించాలన్నారు సి సి ఆర్ సి కార్డులు కౌలు రైతుల గుర్తింపు కార్డు) లకు సంబందించిన రైతుల యొక్క వివరాలు సేకరించి ఆన్లైన్లో నమోదు చేయాలిని సూచించారు అలాగే అన్నదాత సుఖీభవ వెబ్ లాగిన్స్ అందరికి పంపడం జరిగింది. కావునా అందరు సిబ్బంది అర్హత గల రైతుల వివరాలనును అన్నదాత సుఖీభవ వెబ్సైట్లో లో నమోదు చేయాలన్నారు ఈ నెల 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు అలాగే మండలంలో ఉండే రైతులు, పై సేవలను మీ గ్రామ వ్యవసాయ సిబ్బందిని లేక మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించి రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు

## సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు చెల్లించాలి



**ఆదోని మే 8 ప్రభాతవార్త** సీపీఎస్ ఉద్యోగులకు కరువు భత్య బకాయిలు చెల్లించకుండా ఆదాయ పన్ను మినహాయించడం దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో జరగడం ఉద్యోగుల దౌర్భాగ్యం అని ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కమిటీ కన్వీనర్ జి.వీరచంద్ర యాదవ్ మండిపడ్డారు. ఆదాయపు పన్ను చెల్లించినా 60 నెలల కరువు భత్యం బకాయిలు, 2023లో గ్రీన్ ఛానల్లో ఉన్న 34 నెలల బకాయిలు చెల్లింపు ఊసే లేకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. అలాగే ఉపాధ్యాయులు పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా చేయాలని, మున్సిపల్ హైస్కూల్స్ లో మంజూరు అయిన హెడ్ మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు

## పదవతరగతి షార్ట్ మెమోలు

**డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.బిఎస్ఈ.ఏపీ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో**

**కర్నూలు విద్య, మే 8, ప్రభాతవార్త:** 2024-25 విద్యాసంవత్సర పదవతరగతి పరీక్ష ఫలితాలు ఏప్రిల్ 23న ప్రకటించబడ్డాయని షార్ట్ మెమోలు సబ్జెక్టుల వారిగా 08-05-2025 నుండి డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు.బిఎస్ఈ.ఏపీ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ నందు ఉన్నాయని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల లాగిన్ ఆధారాలను ఉపయోగించి సబ్జెక్టువారిగా పనితీరు యొక్క మెమోరాండంను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని షార్ట్ మెమోలలో ప్రధానోపాధ్యాయులు లేదా తల్లిదండ్రులు గుర్తించిన ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ దృష్టికి తీసుకురావాలని, దిద్దుబాటు కోసం అవసరమైన పత్రాలు ఏమైనా ఉంటే వాటిని అందించాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారులు తెలిపారు.

## సిల్వర్ సెట్-2025 గడువు మే 15 వరకు పెంపు



**కర్నూలు మున్సిపల్, మే 8, ప్రభాతవార్త:** క్లస్టర్ యూనివర్సిటి సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు నిర్వహించే అర్హత పరీక్ష సిల్వర్ సెట్-2025 గడువును మే 15 వరకు పెంచుతున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. క్లస్టర్ యూనివర్సిటి సిల్వర్ సెట్ అంటే ఎంతో ప్రతిష్టాత్మకమైన సెట్ అని ఈసెట్ గురించి చాల మంది విద్యార్థులకు తెలియాలనే ఉద్దేశ్యంతో గడువు పెంచామన్నారు. అదేవిధంగా ఉమ్మడి కర్నూలు జిల్లా చట్టుపక్కల గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని వారిని కూడ దృష్టిలో పెట్టుకొని ఈనిర్ణయం తీసుకున్నామన్నారు. సిల్వర్‌సెట్ అర్హత పరీక్ష మే 29న నిర్వహిస్తున్నట్లు క్లస్టర్ యూనివర్సిటి రిజి స్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు.

## సైన్స్ ఉపాధ్యాయుడికి డాక్టరేట్...

**– హర్షం వ్యక్తం చేసిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులు**



**ఆదోనిలీగల్, మే08, ప్రభాతవార్త;** పట్టణంలోని నెహ్రూ స్మారక పురపాలక ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సుధాకర్‌బాబు డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. ఈయన మనోవిజ్ఞాన శాస్త్ర విభాగం తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వారిచే డాక్టరేట్‌ను అందుకున్నట్లు చెప్పారు. ప్రొఫెసర్ ఎల్.కుళ్లాయిరెడ్డి పర్యవేక్షణలో ఉన్నత పాంతాలల విద్యార్థుల సాధన ప్రేరణపై అభిజ్ఞానశైలులు మరియు స్వీయ సామర్థ్యాల ప్రభావం అనే అంశంపై చేసిన పరిశోధనకు యూనివర్సిటీ వారు పీహెచ్‌డీ డిగ్రీని అందించడం జరిగిందన్నారు. అలాగే ఆయా సెమినార్లలో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు. సమర్పించిన పరిశోధన పత్రాలు జాతీయ, అంతర్జాతీయ సైన్స్ పత్రికల్లో ప్రచురించబడ్డాయని, పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ విద్యార్థినీ, విద్యార్థులకు మానసికపరమైన, వృత్తిపరమైన అంశాలపై కౌన్సెలింగ్ తరగతులు కూడా చేపట్టడం జరిగిందన్నారు. నెహ్రూ స్మారక పురపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడికి డాక్టరేట్ రావడం పట్ల ప్రధానోపాధ్యాయులు హలీంసిద్ధికీ, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఆసుపత్రి వైద్యులు మరియు వైద్యసిబ్బంది సెలవులు రద్దు

**కర్నూలు హాస్పిటల్, మే 8, ప్రభాతవార్త:** భారత్-పాక్ మధ్య ఉద్రిక్తత నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు అత్యవసర సమయంలో వైద్యసేవల పరంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ వారి అదేశాల మేరకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవడానికి అవసరమైన చర్యల కొరకు వైద్యులు, వైద్యసిబ్బందికి అప్రమత్తం చేస్తు అదేశాలు జారీచేశారు. అనంతరం ఆసుపత్ర వైద్యులు మరియు వైద్యసిబ్బంది పై అధికారుల అదేశాల మేరకు ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు మరియు వైద్యసిబ్బందికి సెలువులు రద్దుచేస్తు ఉత్తర్వులు జారీచేశారు. అత్యవసర సమయంలో ఎలా వైద్యం అందించాలన్న దానిపై ఆసుపత్రుల్లో ఆక్సిజన్ మరియు మందులు వెంటిలెటర్స్ అందుబాటులో ఉండి వైద్యసేవలకు అందరు సన్నద్ధంగా ఉండాలని అదేశాలు జారీచేసినట్లు ఇంచార్జీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.శ్రీరాములు తెలిపారు.

## డిస్ట్రిక్ మైనార్టీ వేల్ఫేర్ అఫీసర్‌ను కలిసి ఏపీ హాజ్ కమిటీ సభ్యులు



**కర్నూలు హాస్పిటల్, మే 8, ప్రభాతవార్త:** డిస్ట్రిక్ మైనార్టీ వెల్ఫేర్ అఫీసర్ సబియా పర్వీన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాజ్ కమిటీ నూతన సభ్యులుగా బాధ్యతలు స్వీక రించిన సూరి మన్సూర్ అలి ఖాన్ గురువారం మర్యాదపూర్వకంగా కలువ డం జరిగింది. ఈసందర్భంగా డిఎండ బ్ల్యువో రాష్ట్ర హాజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలి ఖాన్‌కు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించడం జరిగింది. పవిత్ర హాజ్‌యాత్రకు వెళ్లె యాత్రీకులకు సేవ చేసే అవకాశం లభించడం ఒక అరుదైన అవకాశమని ఈబాధ్యతను విజయవంతం నిర్వహించాలని డిఎండబ్ల్యువో ఆకాంక్షించారు. అనంతరం మైనార్టీ అంశాలపై చర్చించడం జరిగింది.

# ఎండలు బాబోయి...ఎండలు..!



**-రహదారులు నిర్మానుష్యం....**

**గోనెగండ్ల, మే, 8, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఎండలు మండు తున్నాయి. ఎండలు మండిపోతున్నాయి. మద్యహ్నాం 11.30దాటితే జనం ఆరుబయటకు రావడం మానేశారు. ఎండ తీ వ్రత 40 డిగ్రీలు దాటి పోతుంది. దీంతో ప్రధాన వీదులు నిర్మాణుషంగా మారిపోయాయి. మద్యహ్నాం 12 గంటలకు వీధులలో జనంతో పాటు పశుపక్షాదులు కూడా తిరగడం లేదు. కూల్‌డ్రింక్స్, చెరుకురసం దుకాణాల దగ్గర మాత్రం జనం రద్దీ కనిపిస్తోంది. ఈనెల చివరికి ఎండ తీవ్రత ఎంత ఉంటుందో అని జనం ఆందోళన చెందుతున్నారు.

**-వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి:** రంగా రవళి, ప్రభత్వవైద్యురాలు గోనెగండ్ల.

వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ వైద్యురాలు రంగరవళి అన్నారు. వేసవిలో ప్రజలు ఆరోగ్యసూత్రాలను తప్పక పాటించాలన్నారు. ప్రస్తుతం 39 డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయన్నారు. వేడి వడ గాలలు కారణంగా వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయన్నారు. పని చేసే వారు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు పనులు పూర్తి చేసుకోవాలని కోరారు. స్థానిక ఆరోగ్య కేంద్రాలలో, ఆరోగ్య ఉపకేంద్రాలలో ప్రజల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్దాంగా ఉంచామన్నారు.

# అందరి చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు త్వరలో వివరిస్తా..

**- అవిశ్వాస తీర్మానం హాస్యాస్పదం**

**నందికొట్కూరు, మే 8, ప్రభాతవార్త:**



నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అంటునే అవినీతి ఆక్రమాలకు, బెదిరింపులకు పాల్పడుతున్న అందరి చరిత్రలను త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌బాబు, డిప్యూటి సి.ఎం. పవన్‌కళ్యాణ్, బిజెపినాయకుల దృష్టికి తీసుకెళుతామని సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డిపై టిడిపిలోనే కొంత మంది అవిశ్వాస తీర్మానం పెట్టడంపై ఆయన మండిపడ్డారు. చైర్మన్‌గా ఆయన చేస్తున్న అభివృద్దిని జీర్ణించుకోలేని కొంత అవినీతికి అంటకాగుతున్న అధికారులు, అక్రమ సంపాధనతో అలవాటు పడిన వారు ఆయనపై అవిశ్వాస తీర్మానం అంటూ డ్రామా ఆడుతున్నారని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇసుక దందా, రేషన్ దందా, ప్రభుత్వ కార్యాలయాల వద్ద నెలనెల మామూళ్ళు ఇవ్వాలని బెధిరిస్తున్నారని దీనిని పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతు చైర్మన్‌గా నేను చేస్తున్న అభివృద్దిని చూసి అధికారులు ఓర్వలేక ఇష్టానుసారగా వ్యవహారిస్తున్నారని ఆయన తెలిపారు. సభ్యులు లేక పోయిన అవిశ్వాస తీర్మానం పెట్టారని, నేను నిఇరంతరం అభివృద్దికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మెంబర్ మహేష్‌నాయుడు, టిడిపి నాయకులు పల్లె రఘునాథ్‌రెడ్డి, కాకరవాడ చిన్న వెంకటస్వామి, చిమ్మె బిచ్చన్న వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టరు రాజకుమారికి అవార్డు ప్రదానం




**నంద్యాల, మే 8, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా కలెక్లరు జి.రాజకుమారికి గవర్నరు అవార్డు ఇచ్చారు. నంద్యాల జిల్లా కలెక్టరుగా పదవీ బాద్యతలు స్వీకరించిన కొద్ది కాలములోనే అమె జిల్లా అబివృద్ధికి చేస్తున్న సేవలు ప్రంశనీయం. అలాగే రక్త నిలువల రెడ్‌క్రాస్ ద్వారా అమె సాదిస్తున్నపలితాలు అమోహముగ ఉన్నాయి. ముఖ్యంగా రెడ్ క్రాస్ అబివృద్ధికి చేసిన సేవలకు అమె గవర్నరు అవార్డు అందించారు. గురువారము అమరావతి రాజ్ భవనము లో జరిగిన ప్రపంచ రెడ్ క్రాస్ తలసేమియా దినోత్సవ కార్యక్రమంలో గవర్నరు అబ్దుల్ నజీర్ సమీరా చేతుల మీదుగా రాజకుమారి గోల్డు మెడల్ అవార్డును స్వీకరించారు.

# హత్య రాజకీయాలకు పాల్పడకుండా అభివృద్ధితో ప్రజల మనుస్సులు గెలవాలి

**- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**

**- చట్టంపై తమకు ఉన్న విశ్వాసమే నేరస్తులకు శిక్షపడేలా చేసింది..**



**వెల్దుర్తి, మే8, ప్రభాతవార్త :** హత్య రాజకీయాలకు పాల్పడకుండా అభివృద్ధితో ప్రజల మనస్సులు గెలవాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. కర్నూలులోని తన స్వగృహంలో గురువారం ఆమె రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆమె మాట్లాడుతూ కెఇ కుటుంబీకుల స్వార్థ రాజకీయాలకు నేను నా భర్తని, మా పిల్లలు త ండ్రిని కోల్పోవడంతో పాటు, ఈ రోజు న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో 11 కుటుంబాల భవిష్యత్తు అంధకారంలో పడిపోయిందన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనని తప్పు ఎవరు చేసిన శిక్ష తప్పదని నారాయణరెడ్డి హత్యకేసులో ఈ తీర్పును అందరు తెలుసుకోవాలన్నారు. తమకు చట్టంపై ఉన్న విశ్వాసమే నేరస్తులకు శిక్ష పడేలా చేసిందన్నారు. తన 8 సంవత్సరాలు నీరీక్షణకు న్యాయం జరిగిందన్నారు. కక్షపూరిత రాజకీయాలకు అందరూ దూరంగా ఉండాలని ఆమె సూచించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో తమ ముందు హత్యకు సంబంధించిన ముద్దాయిలు తిరుగుతున్న తాము హత్య రాజకీయాలకు పాల్పడలేదన్నారు. నారాయణరెడ్డి బతికి ఉంటే తమ గెలుపు కష్టమని అనుకున్న కెఇ కుటుంబీకులు కుట్రలు చేసి హత్య జరిగేలా చేశారని ఆమె ఆరోపించారు. వారి కుట్రలకు నేడు 11 మంది భార్యపిల్లలను వదిలి శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు.

**- ఆ రెండు గ్రామాల్లో పోలీసుల పహారా...**

నారాయణరెడ్డి హత్యకేసులో తుదితీర్పు వెలువడిన నేపథ్యంలో చెరుకులపాడు, తొగరే ్చడు గ్రామాల్లో పోలీసుల పహారా ఏర్పాటుచేశారు. పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య ఆదేశాల మేరకు వెల్దురి ్త సిఐ పర్యవేక్షణలో వెల్దుర్తి ఎస్సై అశోక్ చెరుకులపాడులో, క్రిష్ణగిరి ఎస్సై, పోలీసులు తొగర్చేడు గ్రామాల్లో పర్యటించి ఎవరు గొడవలకు దిగరాదన్నారు. ఏదైనా సమస్య ఉంటే తమకు తెలపాలని సూచించారు. ఆవేశాలకు లోనై మీ జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు.

# పోతులూరి వీరబ్రాహ్మంద్ర స్వామి వారి రాథోస్తవం లో పాల్గొన్న కృష్ణమ్మ



**ఆదోని రూరల్ మే 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెసల బండ గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి రథోత్సవం గురువారం జరిగింది ఈ రథోత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొనడం జరిగింది అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు ఈ కార్యక్రమంలో కపటి మాజీ సర్పంచ్ మాధవ్ ఎక్స్ ఎంపీటీసీ శంకరప్ప యాదవ్, పెసల బండ గ్రామ టిడిపి నాయకులు పురుషోత్తం యాదవ్, వెంకటేశ్వర యాదవ్ రాజశేఖర్ రెడ్డి, శివకుమార్ గౌడ్ మల్లికార్జున స్వామి డి రంగన్న, లక్ష్మీనారాయణ మహాదేవ హరి విజయ్ తదితరలు మరియు గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి బిసి జనార్ధనరెడ్డి సతీమణి ఇందిరారెడ్డికి సత్కారం చేసిన ఆర్యవైశ్యమహిళలు



**కోవెలకుంట్ల, మే 8, ప్రభాతవార్త**

కోవెలకుంట్ల పట్టణంలో ఆర్యవైశ్యసంఘం అధ్య క్షులు పెండేకంటిసుబ్రమణ్యం, ఆర్యవైశ్య యువజనసంఘం అధ్యక్షులు కర్నాటిఅభిలాష్‌మణి ఆహ్వానం మేరకు వాసవీ కన్యకాపరమేశ్వరిదేవీ వజ్రోత్సవ వేడుకల్లో చివరిరోజు రాష్ట్ర రోడ్లుభవనాలు, పెట్టుబడులు, మౌలికసదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి సతీమణి బిసి.ఇందిరారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టువ స్త్రాలు, ఒడిబియ్యం సమర్పించిన అనంతరం కలశానికి ఆమె అభిషేకం చేశారు. ఆర్యవైశ్యసంఘ మహిళలు ఇందిరమ్మకు ఒడిబియ్యం అందజేశారు. అనంతరం బిసి.ఇందిరారెడ్డిని, ఇల్లూరులక్ష్మయ్య, టంగుటూరిశీనయ్య, జాగృతి ఇంటర్నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గుండాసుప్రజలను ఆర్యవైశ్యసంఘ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

# ఎటుజెడ్‌బాబుపై దాడిచేసిన ఘటనలో బయటికి రానున్న అసలు వాస్తవాలు!

**నంద్యాల, మే 8, ప్రభాతవార్త ప్రతినిధి**

ఎటుజెడ్ బాబుపై దాడిచేసిన ఘటనలో అసలు వాస్తవాలు బయటకు రానున్నాయి. ఈ ఘటనకు సంబంధించి కొత్తకోణం అవిష్కృతం కానున్నది. దాడి ఘటనలో సివిల్ డ్రెస్‌లో ఓ పోలీసు కానిస్టేబుల్ పాల్గొన్నట్లు విశ్వసనీయసమాచారం. దాడి ఘటనలో సివిల్‌డ్రెస్‌లో ఓ పోలీసుకానిస్టేబుల్ పాల్గొన్నట్లు సమాచారం. దాడిచేసిన కానిస్టేబుల్ ఎవరన్నది చర్చినీయాంశం. దాడి అనంతరం మరల తానే యూనిఫాంతో విచారణలో పాల్గొన్నట్లు తెలుస్తుంది. దాడిసమయంలో అక్కడ దూరంగా ఉన్న కొంతమంది దాడి ఘటనను సెల్‌ఫోన్‌లో వీడియోలు చిత్రీకరించినట్లు పట్టణంలో దుమారం రేగుతోంది. పోలీసుల గుప్పిట్లో ఆ వీడియో సమాచారాలు, మరికొంత సమాచారాన్ని రాబట్టడానికి టుటౌన్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అసలు ఎటుజెడ్ బాబు అలియాస్ వెంకటేష్‌బాబుపై వారితో కలిసి కానిస్టేబుల్ దాడి చేయాల్సిన అవసరం ఏముందని పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. వెంకటేష్‌బాబు దాడి ఘటనలో పాల్గొన్న ఆ రక్షకభటుడు ఎవరన్నది పోలీసులు గోప్యంగా విచారణ జరుపుతున్నట్లు సమాచారం. తనపై ఆ ముగ్గురితో కలిసి దాడి చేసిన ఆ రక్షకభటున్ని చూస్తే గుర్తుపడతానని నంద్యాల జిల్లా ఎస్‌పి, ఎఎస్‌పి దృష్టికి తీసుకువెళ్తానని తనకు తెలిసిన వారితో వెంకటేష్‌బాబు అన్నట్లు సమాచారం. దాడి జరిగిన ప్రదేశంలో ఉన్న ప్రకృతివైద్యశాలలోని సిసిపుటేజిఇలో రికార్డయిన సమాచారాన్ని బలవంతంగా తొలగించాల్సిన అవసరము ఏముందని పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తుంది. దానిని ల్యాబ్‌నకు పంపి సమాచారాన్ని సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమైనట్లు తెలుస్తుంది. వెంకటేష్‌బాబుపై దాడి జరిగిన సమయంలో ప్రకృతి వైద్యశాలలో ఎవరెవరు ఉన్నారు, వారి డేటాను పరిశీలించి విచారించే యోచనలో పోలీసులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లాలో నిజాయితీ నిబద్దతగల పోలీసులు అధికారులు, దాడిలో పాల్గొన్న ఆ రక్షకభటుడిని గుర్తించి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

# విద్యుత్ వైర్లను ఢీకొన్న టిప్పర్

**:-ధ్వంసం అయిన ట్రాన్స్ఫార్మర్, విద్యుత్‌పోల్స్**

**:-తప్పిన ప్రాణాపాయం, రైతుకు తీవ్రనష్టం**





**మంత్రాలయం, మే 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామ సమీపంలో గురువారం ఓ టిప్పర్ 11కెవి విద్యుత్ వైర్లను ఢీకొనడంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, పోల్స్ ధ్వంసం అయ్యాయి. టిప్పర్‌లో ఉన్న వ్యక్తులకు తృటిలో ప్రాణాపాయం తప్పగా రైతుకు తీవ్రనష్టంవాటిల్లింది. వివరాల మేరకు డోన్ పట్టణం నుండి మాధవరంలో ఉన్న స్టీల్ ఫ్యాక్టరీకి ఓ టిప్పర్ ముడిసరుకును తీసుకొని సూగూరు గ్రామంమీదుగా వస్తుండగా వేకువజాము సమయంలో అకస్మాత్తుగా టిప్పర్ హైడ్రాలిక్ పైనవున్న విద్యుత్ వైర్లను ఢీకొంది. ఈ సంఘటనలో రైతు మైత్రి జగన్నాథ్ పొలానికి వేసిన విద్యుత్ వైర్లు, ట్రాన్స్ఫార్మర్, విద్యుత్‌పోల్స్ పూర్తిగా ధ్వంసం అయ్యాయి. టిప్పర్‌లో ఉన్న డ్రైవర్‌కు ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటనతో మాధవరం గ్రామంలో సుమారు మూడు గంటలటు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. రైతుకు సుమారు రూ.50,000 నష్టం జరిగినట్లు తెలిసింది. నా పొలానికి విద్యుత్ సౌకర్యం కల్పించి నాకు న్యాయం చేయాలని రైతు జగన్నాథ్ కోరుతున్నాడు.


# రాత్రివేళల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో అందని వైద్యసేవలు..

**- అవస్థలు పడుతున్న రోగులు - పట్టించుకోని అధికారులు**

**శిరివెళ్ల, మే08, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన శిరివెళ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాత్రివేళల్లో వైద్యం సరిగా అందకపోడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రికి వెళితే నర్సులు డాక్టర్లకు తెలియకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగులు, వారి బంధువులు ఆరోపిస్తున్నారు. రాత్రివేళల్లో అనారోగ్యంతో వచ్చిన రోగులకు సరైన వైద్యం అందకపోవడంతో వైద్యుల తీరు పట్ల రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేసినా, రోగులకు సరైన వైద్యసేవలు అందించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రివేళల్లో కూడా రోగులకు సక్రమంగా వైద్యసేవలు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# మీర్జాపురం గ్రామంలో పిడుగుపాటుకు నాలుగు పాడిగేదెలు మృతి

**కొలిమిగుండ్ల, మే 8, ప్రభాతవార్త:**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి పిడుగుపాటుకు గురై నాలుగు గేదెలు మృతిచెందినట్లు గేదెల యజమాని వెంకటకృష్ణుడు తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే గేదెలను ఇంటిపక్కన దొడ్డిలో కట్టివేయగా అర ్ధరాత్రి ఉరుములు మెరుపులతో పిడుగుపడడంతో నాలుగు గేదెలు మృతిచెందినట్లు గేదెల యజమాని కుటుంబసభ్యులు కన్నీటిపర్యంతం అయ్యారు. గేదెలతో పాలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న మాకు ఈ పరిస్థితి రావడం ఏంటని వెంకటకృష్ణుని భార్య విలపించారు. ఈనాలుగు గేదెల విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని గేదెల యజమానులు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుంది

**- మంత్రి బిసి.జనార్ధనరెడ్డి**

**నంద్యాల, మే 8, ప్రభాతవార్త ప్రతినిధి**



రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి స్పష్టంచేశారు. గురువారం సచివాలయంలో మంత్రిని బ్లూజోఏరోస్పేస్ సంస్థ పౌండర్ ఉత్తమ్, కోఫౌండర్ అమర్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలోని ఏవియేషన్ రంగంలో కార్గో, ప్యాసింజర్ ఈవిటోల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ స్థాపనకు బ్లూజెఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు. రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో రూ.2వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టేందుకు బ్లూజే ఏరోస్పేస్ సంస్థ ఆసక్తికనబరిచింది. రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లు ఎంతో ఉత్సాహం కనబరుస్తున్నారని మంత్రి తెలిపారు. ఏవియేషన్ రంగంలో పెట్టుబడులను పెట్టడానికి ఆంధ్రప్రదేశ్‌లో అనుకూలమైన వాతావరణం ఉందన్న మంత్రి బిసి.జనార్ధనరెడ్డి తెలియజేశారు.

# బయో మైనింగ్ త్వరితగతిన పూర్తిచేయాలి



**- నగరపాలక సంస్థ కమిషనర్**

**కర్నూలు మున్సిపల్, మే 8, ప్రభాతవార్త:**

బయో మైనింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అదేశించారు. గురువారం దంపుయార్డులో బయోమైనింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనరు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో బయో మైనింగ్ ద్వారా చెత్త శుద్ధి చేసే ప్రక్రియ ప్రారంభమయిందన్నారు. డంపుయార్డులో నిల్వ ఉన్న దాదాపు 65 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను రానున్న మూడు నెలల్లో బయోమైనింగ్ ప్రక్రియ ద్వారా శుద్ధిచేసేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ట్రావెల్ యంత్రాన్ని వినియోగించుకొని చెత్తను నాలుగు పద్దతుల్లో ప్రాసెస్ చేస్తారని ప్లాస్టిక్ ఇనుము, గాజు వస్తువులు, రాళ్లురప్పలను వేర్వేరు చేయడం జరుగుతుందన్నారు. అంతకన్నా ముందు కమిషనర్ సెట్కూర్ కార్యాలయం వద్ద నున్న అన్నకా య్యంటీన్‌ను పరిశీలించారు. మెనూ టోకెన్ల సంఖ్య, శుభ్రత అంశాలపై అరాతీశారు. నిర్వహణకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. అలాగే కొత్తబస్టాండ్, గుత్తి పెట్రోల్ బంకు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యాధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, డిఈఈ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచండి..

**- పనులు కావాలని అడిగిన ప్రతిఒక్కరికీ ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలి**

**- ఎంపీడీఓ బి.వి.రమణారావు**



**దేవనకొండ, మే08, ప్రభాతవార్త;**

ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని, పనులు కావాలని అడిగిన ప్రతిఒక్కరికీ పనులు కల్పించేలా ఉపాధిహామీ ఏపీఓ, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ బి.వి.రమణారావు అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని పాలకుర్తి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న చెక్ డ్యాం పనులను ఆయన పరిశీలించారు. కూలీల మస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి ఉపాధి కూలీ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొలతల ప్రకారం పనిచేస్తే గిట్టుబాటు అందుతుందన్నారు. ఉపాధి కూలీలకు సకాలంలో ఉపాధి డబ్బులు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈయన వెంట ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

# శ్రీ యాటగిరి నరసింహ్మస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**నంద్యాల హాస్పటల్, మే 8, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని గోస్పాడు మండలం తేళ్ళపురి గ్రామంలో గత మూడు రోజులుగా జీర్ణోద్ధరణ మరియు సంప్రోక్షణ నూతన విగ్రహా గణపతి, శివలింగ, ఆంజినేయ, ధ్వజ స్థిర ప్రతిష్ఠ మహోత్సవంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు. గురువార జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమలో వైసిపి నాయకులు పి.మధుసూదన్‌రెడ్డి, అమిదెల లోకేష్‌బాబు, అమిదెల నారాయణ, తిరుపతి పెద్ద సుబ్బరాయుడు, కథాల శ్రీనువాసులు, రామసుబ్బారెడ్డి, అన్నయ , గ్రామ పెద్దలు రామచద్రుడు, కతాల వెంకటయ్య, పాశం వెంకటయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర సుందరీకరణకు మొక్కలు నాటాలి:ఈఓ శ్రీనివాసరావు

**శ్రీశైలంప్రాజెక్టు, మే08, ప్రభాతవార్త**



పర్యావరణ పరిరక్షణకు మరియు క్షేత్రాన్ని మరింతగా సుందరీకరించేందుకు శ్రీశైలక్షేత్ర పరిదిలో పలు చోట్ల మరిన్ని మొక్కలను నాటాలని శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు పేర్కన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా గురువారంనాడు దేవస్థానం పరిదిలో పలు చోట్ల మొక్కలను నాటే కార్యక్రమంను చేపట్టారు. తదుపరి సంబందిత అధికారులతో కలసి భ్రామరీపుష్పవనం, రుద్రవనం(రుద్రపార్కు), మల్లమ్మతో టను సందర్శించారు. ఈ సందర్భంగా ఈఓ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోవు వర్షాకాలం ముగిసేలోగా క్షే త్రంలో కనీసం 3వేల మొక్కలు నాటే విదంగా ప్రణాళిలకు రూపోందించాలన్నారు. అదే విధంగా పూలచెట్లు, దేవతవృక్షాలు, నీడనిచ్చే మొక్కలు, పలుఫలజాతులు, సుందరీకరణ మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు రూపోందించాలని ఉధ్యానవన విభాగాన్ని ఆదేశించారు. రుద్రపారు ్కలో ఏకశి లావిగ్రహం ఎదురుగా నందివిగ్రహాన్ని నెలకోల్పేందుకు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగు అదికారులను ఆదేశించారు. దేవస్థాన ఉధ్యావనాలలో చిన్నపిల్లలు ఆడుకునేందుకు మరిన్ని సదుపాయాలు కల్పించాల న్నారు. అదే విధంగా పూర్వపు రోజులలో వినియేగించే తిరగలి, రోకలి, దంపుడురోలు, రుబ్బురోలు, కవ్వం మొదలైన గృహోపకరణాల నమూనాలను రుద్రా పార్కులో ఏర్పాటు చేయాల న్నారు. దీని వలన మన పూర్వపు జీవనవిధానాలపై చిన్నపిల్లలలో అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ పి.మురళీబాలకృష్ణ, హర్టికల్చరర్ అధికారి ఎస్.లోకేష్, ఉధ్యానవన శాఖ సిబ్బంది పాల్గోన్నారు.

# సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ఆదోని రూరల్ మే 8 ప్రభాతవార్త**



ఆదోని మండలం బల్లెకల్లు గ్రామంలో సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం అధికారులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన సైట్ ఓపెన్ చేస్తే దరఖాస్తు చేసుకుందామని వెళ్లిన ప్రజలకు అక్కడ సిబ్బంది ఎవరు లేక కాళీ కుర్చీలు దర్శనమిచ్చాయని, కావున సమయపాలన మరియు విధులను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.